# స్వప్నయుగం

## గోరాశాస్త్రి

### ఊర్ధ్వ జ్ఞాపిక

క్రింది కథానిక చదివి తీరాలనే నిర్బంధం పాఠకులకు లేదు. పుటలు తిరగ వేసినా రాజ్యాంగం ప్రకారం నేరం కాదు, దేశరక్షణ చట్టం శిక్షించదు. అందువల్ల హాయిగా తిరగవేసి తమ ఇష్టంవచ్చిన పుటలపై పాఠకులు అభిమానం చూపవచ్చు.

ఐనప్పటికీ చదవాలనే దుర్బుద్ధి ఎవరికైనా కలిగితే — చిన్న వివరణ : కాదంటే హెచ్చరిక —

**కథాకాలం 1947 నాటిది. ఆ విషయ**మ్ని దృష్టి**లో ఉంచుకుని** చదివితే తప్ప నేటి ప్రొహిబిషన్ కాలంలో తికమకలు **పడతారు.**

ఇంతే సంగతి, చిత్తగించవలెను

— రచయిత.

ఈ కథలో ముఖ్య పాత్రలు — —

సముద్రతీరం, కొబ్బరితోటా, వరిపొలం — తదితర పాత్రలు.

**ఒక** రైతూ, అతడి అనుచర వర్గం, ఒక న్యాయాధికారీ, మాధవి అనే ఒక కాలేజి **అమ్మాయీ**, ఒక కార్మిక వర్గపు చంటి నాయకుడూ, ఇంకా మరి కొందరూ.

సముద్రతీరం మట్టుకు మద్రాస్ మెరీనా తీరం. వరిపొలం, కొబ్బరితోటా, ఈ రెండు **గోదావరి** మండలంలోవి. రైతు కూడా **అక్కడివాడే.** న్యాయాధికారి సరే సర్కారు **వారి** ఆసామీ. మిస్ మాధవి ఆయన మరదలు. కార్మిక నాయకుడి గురించి ఆచోకీ **ఏమీ** తెలియలేదు. ఒకటి మాత్రం ఆయనే అంటూంటాడు. తను మతంవల్ల మానవ **మతానికి** చెందినవాడనీ, వృత్తివల్ల అంతర్జాతీయ విప్లవకారుడనీ, కర్షక కార్మిక విజయోత్కర్ష కోసం తన జీవితం అంకితం చేశాడట. సమస్త శక్తులూ అందుకే ధారపోస్తున్నాడుట. ఇతడి శక్తులన్నీ దేనికో మాత్రం ఇదివరకే ధారపోయబడ్డాయనీ, ఇంకా ధారపోయ్యడానికి మిగిలినవి ఏమీ లేవనీ కొందరు అన్నారు. వారంతా విప్లవ నిరోధకులని ఇతడి వాదం. ప్రస్తుత కథనానికి ఈ గొడవ అనవసరం.

కథలో చిన్న డుమ్మీ పాత్రధారి కూడా ఉన్నాడు. ఇతడే హెడ్ గుమాస్తా ఆనందం. సరిగ్గా చూస్తే, కథ ఒక ఘట్టంలోంచి మరొక ఘట్టంలోకి ప్రవేశించడానికి ఇతడే నిమిత్తమాత్రుడు కాని. కథాంతంలో కూడా వాడు నిమిత్తమాత్రంగానే ఉండిపోవడం కథకి ఒక లోపమే అయితే, జీవితంలో ని సంఘటనలు కథల్లో కళాసత్యానికి అనుగుణంగా జరిగి ఏడుస్తాయి గనకా ? అంతే కాక "నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" అని గీతా వాక్యం. ఆ ప్రమాణంగా ఈ భారతానికి ఆనందంగారు సవ్యసాచి.

కథని ఏ విధంగా ప్రారంభించడం, ఏయే పాత్రలతో అనేదికూడా చిక్కు సమస్యలే. సారస్వత శాస్త్రంలో 'స్ఫాటిక సౌందర్య సూత్రం' అని పూర్వకవి శ్రీశ్రీ చేత కనిపెట్టబడిన సూత్రం ఒకటుంది. ఆ సూత్రం ప్రకారం ప్రస్తుత కథనం ఒకే ఒక దివ్య ముహూర్తాన కథలో పాత్రలందరిచేతా ప్రారంభించబడింది.

అయినా. పాత్రలన్నిటిలోనూ గం మయినదీ ఉదాత్తమయినదీ సము కనుక, అక్కడే కథా ప్రారంభం సాంకేతికంగా నిర్ణయిస్తే తక్కినది సుల అవుతుంది. ఆ సముద్ర తటాన ఒక సాయంత్రం కుమారి మాధవీదేవి కార్మిక నాయకుడు 'మాషా'తో ఏ అంతర్జాతీయ రాజకీయాలు చర్చిస్తోం ఈ కథలో దురదృష్టవశాత్తూ ఒక్కర్తే స్త్రీ పాత్ర.

మాధవి కలవారి ఇంటి ఆడపడు కథా సౌలభ్యంకోసం కాక, కేవలం ని గానే చిన్నప్పుడు తల్లీ తండ్రీ మరణించా అప్పటినుంచీ ఆమె బావగారి ఇంటివ పెరిగింది. అక్కకంటే ఈమె పదే చిన్న. అక్కా బావా ఈమెని అల్లా ముద్దుగా పెంచారు. బావకి ఈమె అం మరీ ముద్దు.

మాధవి నాలుగేళ్ళ క్రిందట మద్రా వచ్చి కాలేజీలో ప్రవేశించింది. అప్పు ఆమె రంగురంగుల సిల్కు చీరలు, జాకెట్లూ తొడిగేది. పొడుగైన లోలక్కులు చెవులకి వేలాడతియ్యడం తెనుగు, అరవం, కన్నడం - ఈ మొదలైన భాషల్లో సిని మాలు అప్యాయంగా చూడడం. సెలవు రోజుల్లో పట్టణం అంతా వేడుగ్గా తిరిగి పెద్దపెద్ద ఫలహార శాలల్లో మంచి కాఫీ తాగడం - ఇవీ ఆమె సరదాలు. ఆమె బావ గారు కనీసం నెలకి ఒక్కసారైనా పట్నం వచ్చేవాడు. అప్పుడు ఇద్దరూ కలిసి ఇంగ్లీషు సినిమాలు చూడడం, రాత్రిపూట ఏ ఇరానీ హోటల్లోనో భోజనం చేసి, ఏ ఇంగ్లీషు హోటల్లోనో రంగురంగు పానీ యాలు సేవిస్తూ రాత్రికి అక్కడే నిద్ర పోయేవారు.

ప్రస్తుతం మాధవి మారిపోయింది. ఆధ్యాత్మికంగా ఎంతో పెరిగింది. జీవితం ఎన్నో గుణపాఠాల్ని ఆమెకి నేర్పింది. కొన్ని వ్యక్తిగత స్నేహాల పరిణామంగా ఆమె దృష్టి రాజకీయాలవేపు మరలింది. తన స్వంత క్షేమం ప్రపంచ క్షేమంలో ఇరుక్కుపోయిందని ఆమె తెలుసుకోగలి గింది. మాషా చెల్లెలు, ఈమె సహపాఠి. ఈ అమ్మాయిలిద్దరికీ మాషా రాజకీయ చైతన్యం కలిగించి, అనేక విషయాలు బోధించాడు. తత్ఫలితంగా ఇప్పటి మాధవి టిష్యూ చీరలు, నైలాన్ చీరలూ - ఇవి మాత్రమే ధరిస్తూ, ఇంగ్లీషు సినిమాలు మాత్రమే చూస్తూ, చాలా ఖరీదైన రాజకీయ శాస్త్ర గ్రంథాలు పరిశోధిస్తూ ప్రపంచంలోని పీడిత మానవీ మానవులు తీసుకురాబోయే విప్లవాగమనాన్ని శ్రీరామ దర్శనాన్ని నిరీక్షించే తరుణ శబరి వలె నిరీక్షిస్తోంది.

ఇప్పట్లో మాధవిని చదువులరాణి సర స్వతితో పోల్చవచ్చును. ఏ యుగ్మాన్ని ఆంధ్రకవి పోతన్న చక్షువత్సవదాయి అన్నాడో, అవి నిజానికి సరస్వతి దేవికి సంగీత సాహిత్యాలకి సాంకేతికాలని మరో ఆంధ్రకవి అన్నాడు. అయితే, మాధవికి అవే గతితార్కిక భౌతిక వాదమూ, చారి


దినదినాభివృద్ధి పొందుచున్న ఆంధ్రప్రదేశ్ ప్రింటింగు ప్రెస్ యజమానులకు

## మా దీపావళి శుభాకాంక్షలు

అయ్యా, మా ఫౌండ్రీల పురోభివృద్ధి గాంచుచున్న మీ పరిశ్రమలకు చేదోడు వాదోడుగా నుండి, అనేక రకములు ఇంగ్లీషు, తెలుగు టైపులు పాయింటు సిస్టములో విరివిగా సప్లయి చేయుచు నుండగలము. గాన మీరుకూడా మాకు బాసటగా నిలచి తగు రీతిని సహకరించండి.

# లక్ష్మీ టైప్ ఫౌండ్రీ

ఫోన్ నెం. 5731

# భారతి టైప్ ఫౌండ్రీ

ఫోన్ నెం. 4166

## విజయవాడ - 2



త్రక యథార్థ దృష్టి అని సాంకేతికంగా చెప్పుకోవడంలో ఏమీ ఆక్షేపణ లేదు. కార్మిక నాయకుడు మాషాకి అవే ఆరాధ్య శిఖరాలు.

ఆ సాయంత్రం మాషా చాలా విషాద సమస్యల్ని మోసుకుంటూ వచ్చాడు. అసలే యీ భూగోళంమీద పరిస్థితులేమీ బాగులేవు.

నొలూలూ ట్రాం పనివాళ్ళ గతి అలాగే ంనంగా వుంది. మెక్సికోనుండి యిటీవల

రతేశూన్యం. రాజుతున్న విప్లవాలు రాజు గానే వున్నాయి. హంగరీలో హోటల్ ర్మికుల జీతాలు ఏమీ హెచ్చుచేయ బడ దని చైనాలో ఒకకెంపు పత్రిక యిటీవల ప్రకటించింది. అంచేత, యీ అంతర్జాతీయ కారణాలవల్ల—

ప్రస్తుతం కార్మిక నాయకుడు మాషాకి డబ్బు అవసరంగా కావాలి. రాజకీయంగా తను భూగర్భంలోకి వెళ్ళిపోవలసిన పరిస్థితులు ముంచుకు వస్తున్నాయి.

మాధవి ఒక ఎర్రని నిట్టూర్పు విడిచింది. "ఎంత కావలసి వుంటుంది మాష్టా ?" అని డగ్గుత్తికతో అడిగింది. "ఎంతో అక్కర లేదు. ఒక్క వెయ్యి రూపాయలుంటే చాలు" అన్నాడు మాష్టారు, ప్రపంచ పీడిత మానవుని నీరసం, నిస్సహాయతా, కంఠస్వరంలో పెట్టి.

"ప్రయత్నిస్తాను. ఒక వారం రోజుల్లో నీకు ఏ సంగతీ చెప్తాను. ఎలాగయినా బావ దగ్గిరే తీసుకురావాలి. కాని ఒక్కసారి వెయ్యి రూపాయలు అడగడానికి భయం వేస్తూంది. ఎందుకని అడిగితే ఏం సమాధానం చెప్పను ? .... అయినా చూస్తాను. రేపు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి మా ఊరు వెళతాను. నాలుగైదు రోజుల్లో వచ్చేస్తాలే" అంది మాధవి.

మర్నాడే బయలుదేరింది మాధవి. బావగారికి టెలిగ్రాం ఇచ్చింది. తెలతెల్లని వేకువ వేళల్లో రైలు ఆ ఊరు చేరింది. సిబ్బందితో సహా బావగారు స్టేషన్‌కి వచ్చారు. ఆ మందిమార్బలానికి మాధవి బావగారు ప్రధాన న్యాయమూర్తి. జిల్లా బంట్రోతులు మాధవికి సలాం చేశారు. గేటు దగ్గిర టిక్కెట్ కలెక్టర్ మాధవిని చూస్తూ ఎవర్నీ టిక్కెట్ అడగడం మరచిపోయాడు.

కారులో యింటికి వెళుతూ జడ్జీ అడిగాడు "ఇలా అకస్మాత్తుగా కొట్టుకొచ్చావేం మాధవీ ?" అని.

"అక్కయ్యని చూడా లనిపించింది." అని పకపకా నవ్వింది మాధవి.

ఇంటికి చేరగానే నిద్రిస్తున్న అక్కయ్యనీ, పిల్లల్నీ, లేపేసింది. త్వరగా కాఫీ కలిపి యిచ్చెయ్యమని వంటమనిషిని హెచ్చరించింది. పిన్ని అంటే పిల్లలందరికీ సరదా.

అక్కతో కబుర్లూ, పిల్లలతో ఆటలూ యింట్లో యిటీవల కొన్న కొత్త వస్తువుల పరిశీలనా, బంట్రోతులయోగక్షేమాల విమర్శ ఇవన్నీ అయేసరికి ఎనిమిది దాటింది. బావగారు ఏంచేస్తున్నారో చూడ్డానికి ఆయన గదిలోకి వెళ్ళింది.

న్యాయమూర్తి సోఫాలో కూర్చుని ఏదో ఖరీదయిన 'లా' పుస్తకం పరిశీలిస్తున్నాడు. పక్కనే టీపాయ్‌మీద రెండు మూడు సీసాలూ, గ్లాసులూ, సోడాబుడ్లూ వున్నాయి. గదినిండా చుట్టపొగ కమ్మింది.... జడ్జీగారు ఆ గదిలో కూర్చొన్నంతసేపూ గదిలో ప్రవేశించడానికి ముగ్గురే ముగ్గురికి అర్హత వుంది : హెడ్ గుమస్తా మిస్టర్ ఆనందం, బిళ్ళ బంట్రోతు వెంకన్నా, ఇంట్లోవుంటే మిస్ మాధవీ.

న్యాయమూర్తి వయస్సు పోల్చుకోవడం అంత సులభం కాదు. పేకజువ్వ శరీరం. రాగరంజితమైన విశాల నేత్రాలు. కాని, ఆ కళ్ళల్లో ఎప్పుడూ ఏదో భయం, ఆందోళన ద్యోతకం అవుతూ ఉంటాయి. తన పదార్థాల ఆహారంమీదా, తన మనీపర్సు సౌష్ఠవం మీదా, దేశపు భవితవ్యం మీదా అట్టే నమ్మకం లేనివాడు. భార్యతో చనువుగా ఉండటానికి భయం. పిల్లలమీద విపరీతమైన అభిమానం.

బావ కూర్చున్న సోఫా అంచునే కూర్చున్నది మాధవి. "ఇంకా ఒక పక్క పూర్తిగా తెల్లారలేదు - అప్పుడే అగ్గిపుల్లలు వెలిగించి సీసాల్లో వేస్తున్నావా, బావా ?" అంది గోముగా నవ్వుతూ, అతని ఉంగరాల జుట్టుని వేళ్ళతో ముళ్ళుపెడుతూ.

న్యాయమూర్తి జాలిగా నవ్వాడు. 'మాధవీ !' అన్నాడు. 'ఓయ్' అంది పావురం కూసినట్టు. తియ్యని కిలికించిత ధ్వనితో.

"నేనిప్పుడు ఓ చిత్రమైన స్థితిలో వున్నాను. అప్పుడప్పుడు ఏం జరుగుతుందో తెలుసా ? భూత వర్తమానాలకి మధ్య ఉండే రేఖ ఏదో మనస్సులో చెరిగిపోతూంటుంది: చెరిగిపోయి, అవగాహన "రివర్స్ గేర్"లో పరిగెడుతుంది. మనం కృష్ణాపురం వదిలేసి ఎన్నాళ్ళయిందో చెప్పు ! నిన్న సాయంత్రం ఏం జరిగిందో తెలుసా ? క్లబ్బునుంచి వస్తూంటే ఇదే కృష్ణాపురం అనుకున్నాను. అనుకొని ప్లీడరు వెంకట్రావ్ ఇల్లు వెతకడం మొదలెట్టాను.... తమాషాగా లేదూ ?" అని గర్వంగా అడిగాడు న్యాయమూర్తి.

మాధవి నవ్వు ఆపుకోలేకపోయింది.

"బావా ! నువ్వు ఈ క్షణంలో నిజంగా ముద్దొస్తున్నావు. పురాణాల్లో యోగులూ, ఋషులూ, సాధించలేని నిర్వాణ స్థితిని ఇట్టే అందుకొంటున్నావు !" అని అతని కంఠానికి తన రెండు చేతులూ పెనవేసింది. "కొంపతీసి నేనింకా పరికిణీ కట్టుకుని తిరుగుతున్న మాధవినే అనుకోవడం లేదు గదా !"

"ఇప్పుడైనా, పరికిణీ కట్టుకు తిరిగితేనే నా కళ్ళకి బాగుంటావు."

ఇంతట్లో బిళ్ళ బంట్రోతు వెంకన్న తలుపు తట్టాడు. వాళ్ళ గుండెల్లో గంధర్వ గానం ఆగిపోయింది. "ఆనందంగారు తమ దర్శనంకోసం వచ్చారు." అన్నాడు వెంకన్న, తలుపు తెరుచుకొని లోపలికి వస్తూ.

మాధవి గిరగిరా తిరిగి చప్పట్లు కొట్టింది. "మిస్టర్ ఆనందం ! వెళ్ళి స్థానిక పతితల యోగ క్షేమాలు అడిగివస్తాను" అని ఈల వేసుకుంటూ బయటికి పరుగెత్తింది. ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ న్యాయమూర్తి ఆమెని అనుసరించాడు.

మిస్టర్ ఆనందం హాలులో నిరీక్షిస్తున్నాడు. హాలునిండా సోఫాలు, కుర్చీలూ, తివాసీలూ, గోడలకి రెండు పులి చర్మాలు వేలాడతీసి వున్నాయి. సోఫాల మెత్తదనం పరీక్షిస్తూ, పులిచర్మాలు ఒకసారి తడిమి చూస్తూ, అతడు లోలోపల ఏదో ఆలోచించుకుంటున్నాడు. ఇంతలోకే జడ్జీగారూ, మాధవీ హాలులోకి ప్రవేశించారు.

"గుడ్ మార్నింగ్ యువర్ ఆనర్ ! గుడ్‌మార్నింగ్ మాడమ్ ! తమరు ఎప్పుడొచ్చారు, మెడ్రాస్‌నుంచి ?" అన్నాడు ఆనందం, వినయం ఉట్టి పడుతూ.

జడ్జీగారు తల పంకించి వూరుకున్నారు. "మార్నింగ్ ఆనందం ! నేనేనా ? నేను తెల్లారకట్ట బండీలో వచ్చాను. ఊళ్ళోఅంతా కులాసాయేనా ?" అంది మాధవి.

"చిత్తం, చిత్తం" అని జడ్జీగారిని ఉద్దేశించి "ఇవాళ హనుమంతులంక పాలెం కేసు ఆర్గుమెంట్లు యువర్ ఆనర్ ! మనవి చెయ్యడానికి వచ్చాను" అన్నాడు.

జడ్జీగారి అవగాహనలో ఏదో కదిలింది.

"అంటే చంద్రయ్య ప్రోనోటు కేసేనా? జ్ఞాపకం ఉంది.... కేసు మాటకేంగాని, ఆనందం, అమ్మాయి పట్నంనుంచి వచ్చిందా, మంచి డిన్నర్ 'ఏరేంజి' చెయ్యాలి. కాస్త చూడు" అన్నారు.

మిష్టర్ ఆనంద్ తనలో తను దగుకున్నాడు అప్రయత్నంగా అతనికి వాళ్ళ అమ్మమ్మ పఠించే అన్నపూర్ణాష్టకం స్ఫురణకొచ్చింది. పైకి మాత్రం 'చిత్తం, చిత్తం' అన్నాడు.

మాధవి సోఫాలో కూర్చుని గోళ్ల ఎరుపుదనం పరీక్షించుకుంటోంది. ఆనందంవేపు సాలోచనగా చూసింది. ఓహో! హెడ్ గుమాస్తా ఆనందం! నడిమి వయస్సులోకి ప్రవేశిస్తున్నాడు. అధికారుల క్రీగంటి చూపుల్ల నీడల్లోనే ఇంతకాలం అడుగులు వేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. అధికారులకి ఎర్రగులాబీలు ఇష్టం. అంచేత తను కూడా గులాబీలు వాణ్యం చెయ్యడం నేర్చుకున్నాడు. తనస్వంత నీతులకి, ప్రవర్తనకీ అభిరుచికి అలవాట్లకీ - తన వ్యక్తిత్వానికే ఒక అనన్యమైన రూపం కల్పించి ఆ రూపాన్ని అధికారుల తలల్లో నాలికగా ఉపయోగిస్తున్నాడు. ప్రతిఫలంగా ఇతడు ఆశించేది ఏమిటి?.... ఓహో, బూర్జువా సౌఖ్యాల్లో ఎంత మాధుర్యం వుంది! బూర్జువా సంస్కారంలో ఎంత సన్నిగూఢ సమ్మోహన శక్తి వుంది. న'మాంస భక్షణ చేసే వారిచేత కూడా నాజూకు ప్రదర్శింపజేస్తుంది. అక్కడ కూడా 'టేబిల్' మర్యాదలు పాటిస్తూ, కత్తులూ, ఫోర్కులూ ఉపయోగిస్తారు. ఈ సంస్కారపు ఆకర్షణని ప్రతిఘటించేందుకు ఆనందం ఏపాటివాడు? అమాట కొస్తే తనుమాత్రం ప్రవాహంలో పడి కొట్టుకుపోవడం లేదా? పోతేమాత్రం ఏం? ఇంగ్లీషువాడు చెప్పినట్టు ఇసకలో పరిగెత్తి అదృశ్యమైపోతాయి. ఇంద్రధనస్సు జీవితం ఏం శాశ్వతం?

"మిష్టర్ ఆనందం!" అంది.

"అమ్మా! ఏం శలవ్?"

"ఊళ్ళో సోడాల వ్యాపారం సక్రమంగానే వుందా? పతివ్రతలు క్షేమమేగా?"

లక్షణంగా తల్లీ! ప్రబంధాల్లో వర్ణించి[న] పట్టణాలవలె ఊరు లోకభీకరంగా ఉ[ంది]. మా ఊరికేం అమ్మా! మా ఊరు ని[త్యం]గా అగ్నిమిత్రుడి ఆస్థానం" అన్నాడు, మి[ష్టర్] ఆనందం.

"విదూషకా! నేటికి కొలువు చాలింతము" అ[ని] ఆజ్ఞాపించి మాధవి శుద్ధాంతంలోకి ని[ష్క్ర]మించింది. జడ్జీగారు ఘాటైన చుట్ట కా[లు]స్తూ, ధూమవిన్యాసాలని పరీక్షిస్తున్నా[రు]. మిష్టర్ ఆనందం అలాగే నించున్నా[డు]. అంతట యవనిక జారును.

* * *

ప్రోనోటు కేసులో ఉదహరింపబడ్డ చం[ద్ర]య్యే కథనంలోని రైతు. కొబ్బరితోట ఇ[త]డిదే. వరిచేను మాత్రం ఇతని పినతం[డ్రి] కొడుకు సూరయ్యది. కొండొక ప్రో[నో]టు సాక్ష్యంగా సూరయ్య చంద్రయ[్యకి] ఎనిమిది వేల రూపాయల బాకీ.

[ఆం]ధ్ర కవుల్లో ఎందరో మహానుభావులు గో[దా]వరి నదిమీద పాటలూ, పద్యాలూ రా[శా]రు. ఆదికవి నన్నయని లాలించి పెంచి అ[తని]చేత శ్రీమదాంధ్ర మహాభారతం ప్ర[ారం]భింప చేసింది. గౌతమి నదీమతల్లే అ[ని] కవివాక్కు. ఎన్నో మహాంధ్ర నాగరిక[త]లు గోదావరి గర్భంలో జీర్ణించాయనీ, కా[ని]దినుండి గౌతమి మన సీమలో ని[ర]ంగా ప్రవహిస్తూ అమృత జలాలచేత దే[శా]న్ని సస్య శ్యామలం చేస్తూ మన జా[తి]ని కన్నతల్లివలె కాపాడుతూ వచ్చిందని రు[...] కంఠాలతో మన కవులు అనంతరా[గా]ల్లో ఆలాపించారు. తొల్లి రాజరాజు ఖ[...]కాంతలు గోదావరిలో జలక్రీడలు ఆడేవు[వా]రారు. ఉభయ సంధ్యల్లో నన్నయ్య గో[దా]వరి ఒడ్డున గాయత్రి జపించే ఉ[...]రాసు. అటువంటి గోదావరికి ఈ శ[తా]బ్దారంభంలో ఒక సీమదొర, కాటన్ అ[నే] అప్రాచ్యుడు, ఆనకట్ట సముద్రంలో క[లసి]పోకుండా కాపాడాడు.

[చం]ద్రయ్య కొబ్బరితోటా, సూరయ్య వ[రి]చేనూ, రెండూ గోదావరి కాలువ ఒ[డ్డు]నే వున్నాయి. చేసులో మొక్కా, తో[ట]లో చెట్టూ, ఆ కాలువనీటినే పీల్చుకు[న్న]ాయి. ఆ మట్టిసారం వల్లే ఎదుగుతాయి. తరతరాలనుంచీ సూరయ్య చంద్రయ్యల పూర్వులుకూడా ఆగడ్డమీదే పుట్టి పెరిగి ఆ గడ్డలోనే కలిసిపోయారు.

కాని చంద్రయ్య సూరయ్యల హయాంలో చేనూ, తోటా అనేకసార్లు పరాభవాన్ని పొందాయి. వాటి పరువు మర్యాదలు అనేకసార్లు కోర్టుకి ఈడవబడ్డాయి. చిత్రాంగి జలక్రీడలనాటి ఏ మాత్సర్య నాగరికతలు గోదావరిలో కలిసిపోయాయోగాని, కథ కాలపు గౌతమీ జలాల్లో అవే విజృంభించినట్టు కనబడుతుంది. ఆ జలదోహదం వల్ల పెరిగిన చంద్రయ్య, సూరయ్యలకి అందుకే రంగురంగుల కొత్త కోర్కెలు. కొబ్బరితోటలో కొత్తగాలి, వరిచేను కొత్త పరాభవం,

సూరయ్య రాసి ఇచ్చిన ప్రోనోటు కాలదోషం పట్టే సమయానికే సూరయ్య కూతురు రంగమ్మ పెద్దమనిషి అయింది. రంగమ్మని తన బావమరిది నరసయ్యకి ఇచ్చి పెళ్ళి చెయ్యమనిచంద్రయ్య అడిగాడు. "వాడికా? ఆ ముదనష్టం మొహానికి! ఆ యంబ్రహ్మాకి, పంతంటి అమ్మాయిని వాడి వాతని వెయ్యడమా? ఆ పని ఘస్తే జరుగదు!" అని కాంద్ర పావయ్యకి కూడా లేని పౌరుషంతో అరిచాడు సూరయ్య.

"అయితే మన బాకీ అణాపైసలతో తక్షణం కక్కమనండి" అని చంద్రయ్యకి భార్య హితబోధ చేసింది అంతఃపురంలో ఒక రాత్రి. తత్ఫలితంగా సర్కారువారి కోర్టు స్టాంపులు కొన్ని చెల్లుబడి అయాయి. ఇద్దరు ప్లీడర్లకి పని తగిలింది. "ఎనిమిది వేలకి మరో ఎనిమిది వేలు ఖర్చయినా సరే. ఈ సూరిగాడి అంతు చూస్తాను!" అని భీష్మమైన ప్రతిజ్ఞ చేశాడు చంద్రయ్య. దావా వేయబడ్డది.

మాషా, మాధవీ మెరీనా బీచ్‌లో ప్రపంచ సమస్యలు పరిశోధిస్తున్న సాయంత్రమే హెడ్డు గుమాస్తా ఆనందం ఇంటికి చంద్రయ్య వెళ్ళాడు.

కథంతా విని ఆనందం అన్నాడు: "తప్పకుండా చేద్దాం. ఉమ్మడిగా సాగుచేసే వరిచేను సూరయ్య ఒక్కడూ ఎలా కోసుకొంటాడూ? చేను కొయ్యకుండా ఇంజం

కదా ఆర్డరే కదూ నీకు కావలసింది? అలాగే పడిపిద్దాం. ఎల్లుండి రాత్రి ఏడు న్నర గంటలకి రిఫ్రెష్‌మెంటు రూమ్‌కి రా. అక్కడ ముందు గదిలో నన్ను కలుసుకో. వెనక గదిలో జడ్జిగారుంటారు. తరువాత కార్యక్రమం నేను నడిపిస్తాను" అని.

ఆ ఎల్లుండి రాత్రి అలాగే రిఫ్రెష్‌మెంట్ రూమ్ ముందు గదిలో హెడ్ గుమాస్తా అనందం ఉన్నాడు; జడ్జీగారూ, మాధవీ వెనక గదిలో కూర్చున్నారు. టేబిలు శుభ్రమైన 'క్లాత్' కప్పబడి శంకరుడి ఫాలతలం వలె, అతడి జటాజూటంలోని నెలవంక వలె, అక్కడే ఉన్న గంగవలె తెల్లగా మెరుస్తోంది. టేబిలుమీద బ్రహ్మతేజస్సుతో ప్రకాశించే పానీయాల సీసాలు. ఒక్కొక్క సీసా కాళీ అవుతుంటే అగ్గిపుల్లలు వెలిగించి అందులో పడేస్తున్నారు, న్యాయాన్యాయాన్ని విడదీసే జడ్జీగారు.

ఇవతల గదిలో మిస్టర్ ఆనందం చంద్రయ్యని అడుగుతున్నాడు "నీకు యిదంతా కొత్తగా అనిపించి కంగారు పడుతున్నావా?" అని. ఆ ప్రశ్న చంద్రయ్యకి అవమానకరంగా తోచింది.

"అబ్బే! ఎంతమంది ఆఫీసర్లనీ. ఇన్‌స్పెక్టర్లనీ యిక్కడికి తీసుకొచ్చి మేపాను. ఆనందంగారూ! నాకిది కొట్టినపిండే" అని నాగరికత ఉట్టిపడుతూ చెప్పాడు.

"అయితే నువ్వు వుత్తసోడా తాగవన్న మాట."

"జన్మలో లేదు. నాకేంకర్మ. వుత్తసోడా తాగేదాకా!" అన్నాడు రైతుబిడ్డ.

అక్షరాలా నిజం. ఉత్తసోడాలు తాగితే ఇన్‌స్పెక్టర్లూ, ఆఫీసర్లూ, యీ గంధర్వుల స్నేహం ఎలా లభిస్తుంది? శ్రీరామనవమి ఉత్సవాలూ, గణపతి నవరాత్రులూ ఇవన్నీ తను ఉత్తసోడాలు తాగే నిర్వహించాడా?

గది బయట జన సంకులం. శీతాకాలం. సుఖమైన చలి. జడ్జీగారి శరీరంలోనూ మనస్సులోనూ మాత్రం వెచ్చగా వుంది. క్రమంగా అతడి చైతన్యంలో భూతవర్తమానాల మధ్యరేఖలు చెదిరిపోతున్నాయి. దేవత్వం అందుకునే ఆ నవరత్న ఖచిత ముషాల్లో కాలస్వరూపమే అతనికి ఒక పెద్ద మైదానంవలె స్ఫురిస్తుంది. అంతులేని మైదానానికి కొలతలు, మైలురాళ్ళు ఏమిటి; నిన్న, ఇవాళ, రేపూ, అనే మాటకి అర్థం ఏమిటి? ఇదేమిటి, మాధవి పక్కనకట్టుకు కూర్చుంది? పరికిణీలు కట్టుకు తిరిగే మాధవి టిష్యూచీర ఎక్కడ సంపాదించిందో.

జడ్జీగారి చైతన్యం భూతకాలంలోకి పరుగులు తీసింది. ఘటికాయంత్రంలో ముళ్ళు దగబడా పది సంవత్సరాలు వెనక్కి తిరిగిపోయాయి. ఆ క్షణాన తను వున్నది ఇంకో ఊరనీ, ఇది పక్క స్టేషన్ రిఫ్రెష్‌మెంటు రూమ్ అనీ శ్రీవారి భావన.

ఆ క్షణాన ఏదో రైలుబండి ప్లాట్‌ఫారం మీదవుంది. గార్డు ఈలవేసి జండా ఊపాడు. ఈల విన్నాడు జడ్జీ రామబాణం వలె గది దాటించి దూసుకువచ్చి కదులుతూన్న రైలు ఎక్కేశాడు. రైలు కదిలిపోయింది.

ఇదంతా ఒక్క క్షణంలో, మెరుపు మెరిసినట్లు జరిగింది.

'బావా!' అని కేకవేసి మాధవి ముందు గదిలోకి ఆత్రుతగా వచ్చింది. అంతట్లోకే బావ రైలు ఎక్కేశాడు. అప్పటికే రైలుబండి వేగం అందుకొంటోంది.

గది గుమ్మం దగ్గిర ఆమె సాలభంజిక వలె నిలుచుండిపోయింది. ఆమె గుండెల్లో రైలు చక్రాలు తీవ్రంగా తిరిగిపోతున్నాయి. ఎరుపు జీరలు నిండిన ఆ పెద్ద కాటుక కళ్ళు మరీ పెద్దవి చేసి గాలిలోకి చూస్తోంది. అనాచ్ఛాదితమైన పసిడికాంతుల హస్తాలతో, గులాబీ రంగు టిష్యూ చీరలో, చేలాంచలాభ్యంతరం నుంచి చారిత్రక యదార్థ తత్వపు గతితార్కిక భౌతికవాదపు సంక్షోభ సౌందర్యంతో, ఎవడో మహాశిల్పి మహాదేవి నిశామానుషమ్ముగా ... చే జ్వాలాత్స్వప్నాల రాగరంజిత ఘడియల్లో సృజించుకున్న లావణ్యమూర్తి వలె—

గది గుమ్మం దగ్గిర నిలుచుంది మాధవి.

ఇవతల గదిలో టేబిలుముందు కూర్చుని చంద్రయ్యా, ఆనందం సీసాల లోతు పరిశీలిస్తున్నారు. అకస్మాత్తుగా గుమ్మంలోని మాధవిని చూశాడు ఆనందం.

ఆ క్షణంలో అతనీ గుండెల్లో క్షీరసాగర కల్లోలం.

ఓహో! కాశ్మీరపు కుంకుమ తోట, భీమనాగ్ రసగుల్లా, హాలీవుడ్ నృత్య యువతి, ఆఫ్రికా ఘోరాటవుల్లో అర్ధరాత్రపు నీగ్రో మత్తకాశిణుల బృంద నృత్యపు సంగీతం, కరదీపికల జ్వాలా తోరణాలు, బాలీబాలల హాలాహలా హల్లీసకం, మాంటికార్లో, న్యూయార్కు దీపాలు, బావా ఫిజీరియో రిటా కార్మెన్ మిరాండా— ఇన్ని సుఖానుభూతుల సౌందర్యాలు ఆ క్షణంలో మెరిసి, మరుక్షణంలో వెలిగి, సుషుమ్నాంతరాళం కదలి, చిత్త మేకాగ్రత నిర్వృతిం జెందె. ఓహో వెయ్యి వీణల నాదం! వెయ్యి వజ్రఖండాల మైకం! వేనవేల నైలాన్ చీరల శుభ్ర శోభ! ఓహో, దేవతలకి అమృతం పంచిపెట్టబోయి తానే తాగేసి తేన్చి వస్తున్న మోహిని. ఓహో! సంగీత సాహిత్యాలకి ఒత్తిడి! ఓహో, సాహిత్య సంగీతాల ఒరిపిడి! ఓహో!— ఆనందం చెవుల్లో ఏదో సముద్రపు తుఫాను హోరు.

"ఏం జరిగింది అమ్మగారూ?" అని పాటి గొంతుకతో అడిగాడు ఆనందం.

"మా బావండీ! ఆ రైలు ఎక్కేశారు."

"ఏ రైలు?"

"అదేనయ్యా, ఇప్పుడా ప్లాట్‌ఫారం మీద ఆగలేదూ! కదిలే సమయానికి ఆ రైలు ఎక్కేశారు. ఇప్పుడేం చెయ్యడం! మంచి గొడవలో పడిపోయానే!"

ఆనందం బుర్రలో తిమ్మిరి తగ్గింది. పరిస్థితి బోధపడింది.

"బయట కారుకూడా వుంది. డ్రైవర్ని పొమ్మని, బావే డ్రైవ్ చేసుకువచ్చారు. పర్సుకూడా బావ జేబులో ఉండిపోయింది. నా పర్సు తెచ్చుకోకుండా వచ్చేశాను. ఇప్పుడేం దారి!"

ఆనందం ధీరోదాత్తంగా అన్నాడు: "మరేం ఫరవాలేదు. ఈ మాత్రానికే కంగారుపడిపోవాలా అమ్మా! అయ్యగారికేం భయంలేదు. వారికది అలవాటే. తిరుగు

బండిలో వచ్చేస్తారు. కారులో మిమ్మల్ని దిగబెట్టేస్తాను."

అన్ని బిల్లులూ చంద్రయ్య సగర్వంగా ఇచ్చేశాడు. కారులో ముగ్గురూ నిష్క్రమించారు. మిస్టర్ ఆనందం డ్రైవరు. అదే హెడ్ గుమాస్తా ఆనందంలోని ప్రత్యేకత. "కార్యేషుదాసి" అనే శ్లోకార్థానికి అతడు పురుష రూపంలో ఒక ఉదాహరణ.

జడ్జీగారి బంగళాకి సుదూరంలోనే చంద్రయ్య కొబ్బరితోట తోటలోనే అతడి యిల్లు. కారు చంద్రయ్య యింటి ముందు ఆగడం, దూరాన జీడిమామిడి చెట్ల కట్టవ మీద చంద్రుడు ఉదయించడం రెండూ ఒక్కసారే జరిగాయి.

మాధవిని ఉద్దేశించి చంద్రయ్య అన్నాడు "అమ్మా! మీరు సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మి లాంటివాళ్లు. అగర్భశ్రీమంతులు, అధికార్లు. మీరు రావడం వల్ల మా ఇల్లు పావనం అయింది. లోపలికి దయచేసి ఒక్క గ్లాసుడు పాలు పుచ్చుకు మరీ వెళ్ళండి."

"థాంక్స్, క్షమించాలి. నాకు పాలు సయించవు... అయినా మీ రింతగా ఆదరించినప్పుడు కాదనకూడదు. ఇక్కడికే తీసుకు రండి. లోపలికి రాలేను. త్వరగా ఇంటికి పోవాలి. అక్కయ్య కోప్పడుతుంది" అంది మాధవి.

లోపలికి వెళ్ళి రెండు వెండి గ్లాసులలో ఎర్రగా కాగిన ఆవుపాలు తీసుకొచ్చాడు చంద్రయ్య. అవి తాగేసి మిస్టర్ ఆనందం, మాధవీ కారులో వెళ్ళిపోయారు.

జడ్జీగారి బంగళా హాలులో పెట్రోమాక్సు దీపాలు వెలుగుతున్నాయి. బిళ్ళబంట్రోతు గుమ్మందగ్గర కునికిపాట్లు పడుతున్నాడు. కారుచప్పుడు విని ఉలిక్కిపడి లేచి నించున్నాడు, తలపాగా సరిచేసుకుంటూ.

హాలులోకి ప్రవేశిస్తూ మాధవి అడిగింది: "అచ్చన్నా! దొరగారు యింకా రాలేదా? అమ్మగారు నిద్రపోయారా, మేలుకునేవున్నారా?" అని.

"చిత్తం, చిత్తం! దొరగారు యింకా రాలేదండి. అమ్మగారు నిద్రపోతున్నారు." సోఫాలో కూలబడి "సో, మిస్టర్ ఆనందం! మెనీ థాంక్స్. మీరు చేసిన ఉపకారం జన్మలో మరచిపోలేను. బావగారు రాగానే చెప్తాను. మీరేగనుక అక్కడ లేకపోతే నేను ఏమయి ఉండేదాన్ని! 'షేమ్! బ్రూట్‌లాగ సైకిలెక్కి వెళ్ళిపోయాడు చూడండి!'" అంది మాధవి.

"ఇందులో ఏముందమ్మా! నా డ్యూటీ నేను చేశాను అంతే. మీకు ఉపకారం చెయ్యగలిగినంత తాహతు ఎక్కడిదీ నాకు? మీకు ఏదైనా ఉపకారం చేస్తే బతకవలసిన స్థితి గాని—"

"అలా అనకండి మిస్టర్ ఆనందం! ఆ మాటకొస్తే నేను మీకేం ఉపకారం చెయ్యగలను! ఒక విధంగా చూస్తే నాకంటె మీరే నయం. ఉద్యోగం చేసి డబ్బు సంపాదించి స్వతంత్రంగా జీవిస్తున్నారు."

"ఏం ఉద్యోగం అమ్మా! మీరు కట్టుకున్న చీర ఖరీదుపాటి వుండదు నా నెల జీతం."

"నిజమేకాని, నేనుకూడా డబ్బుకు ఇబ్బంది పడుతుంటాను, ఆనందం!"

మిస్టర్ ఆనందం ఆశ్చర్యం ఉట్టిపడుతూ అన్నాడు "అదేమిటండీ, అలా అంటారు! మీకు డబ్బుకి ఇబ్బంది ఏమిటి?"

"నిజం! మీరు ఎందుకు నమ్మరూ? ప్రస్తుతం నాకు ఒక వెయ్యి రూపాయలు అర్జంటుగా కావాలి. అందుకే ఇక్కడికి వచ్చేను. ఇస్తే బావ ఇవ్వాలి. లేకపోతే నా కెక్కడనుంచి వస్తుంది చెప్పండి?" అంది మాధవి జాలిగా, నిస్సహాయంగా.

"అలా అనకండమ్మా! మీకేం? మహారాణులు! వెధవ డబ్బు. డబ్బనగా ఏముందండీ! మీరు తలుచుకుంటే డబ్బు గిరగిరా తిరిగి మీ కాళ్ళ దగ్గిరకే వస్తుంది. ఒక వెయ్యి రూపాయలు! అంతేనా! తెల్లారనివ్వండి. నేను తీసుకు వచ్చి ఇస్తాను" అన్నాడు హెడ్ గుమస్తా.

గతుక్కుమంది మాధవి. అతన్ని వుండకోమని చేతితో సంజ్ఞచేసి 'అచ్చన్నా!' అని కేకవేసింది.

"చిత్తం!' పరిగెత్తుకుంటూ వచ్చాడు అచ్చన్న.

"నువ్వు పో ఇంక ఇంటికి. దొరగారు వచ్చాక నేను చెపుతాలే" అని అచ్చన్న గేటు దాటేవరకూ చూసింది. తరవాత సన్నని కంఠధ్వనితో అంది: "సాయంత్రం నించీ అన్నీ వింతగా కనిపిస్తున్నాయి. మిస్టర్ ఆనందం! వెయ్యి రూపాయలు మీ రెక్కడనుంచి తీసుకురాగలరు?"

ఆమె తెలివితక్కువకి జాలిపడుతున్నట్టు ఒక్క నవ్వు నవ్వాడు. "మీకు తెలియంది ఏముంది మాధవీ అమ్మా! ఇది గుమస్తాల పరిపాలన యుగం: ఆఫీసర్ల ఆటవిడుపు యుగం. రాజ్యభారం అంతా ఆఫీసరు గుమస్తాలకే వదిలేసి తను కేవలం దివ్యానందానుభూతుల్ని వెతుక్కుంటూ కాలం గడుపుతాడు. కాని ఏదయినా ప్రమాదం వస్తే మట్టుకు ఆ ప్రమాదానికి గుమస్తాని బలిచేసి తను ఇంకో మెట్టు పైకి పోతాడు. ఈ స్వర్ణయుగపు పరిపాలన మీకు తెలీదు గనకనా! అంచేత నాకు వెయ్యి రూపాయలు ఏపాటివి? అయితే ఇందులో ఒక ధర్మసూత్రం ఉంది. పూజాద్రవ్యం పూజకే ఖర్చుపెట్టాలి. ఒక్క కానీ ఇంటికి తీసికెళ్ళినా బెడిసికొడుతుంది. ఇంటి ఖర్చుకి మాత్రం సర్కారువారి జీతమే."

అదంతా వింటున్నకొద్దీ మాధవి ఆలోచనలు వెర్రిపోకిళ్ళు పోయాయి. ఈ హెడ్ గుమస్తాగాడు ఏమిటి అంటున్నాడు?

"ఒకవేళ మీరు వెయ్యి రూపాయిలూ నాకిచ్చారే అనుకోండి! బావకి తెలిస్తే!"

"అసలు తెలియక్కరలేదు. ఒకవేళ తెలిస్తే మట్టుకు? ఆ మాత్రం మీరు చూసుకోలేరూ? మీరు ఏంచేసినా ఆయనకి కోపం రాదు...."

మాధవి గుండెల్లో విమానాలు హోరెత్తాయి. 'ఎక్కడికి మాధవీ?' అని తన్ను తనే ప్రశ్నించుకొంది. కాని ఫరవాలేదు. వర్గవైషమ్యాలు పేరుకుపోయి సమాజం మూలుగుతోంది. డబ్బు కొంతమంది దగ్గిరే గడ్డకట్టుకుపోయింది. దాన్ని ముందు కరిగించి ప్రవహింప చెయ్యటం అవసరం. ఆ తరువాత, దాని విష్ణోన్నతాలు అదే చూసుకుంటుంది. ప్రస్తుతం మన నీతులూ, ఆదర్శాలూ, ప్రవర్తనలూ, యివన్నీ గందరగోళంగా చిక్కుపడిపోయి ఆకారాలు మారిపోయాయి. ఈ సంక్లిష్ట

భావాల పరస్పర విరుద్ధ ధర్మాల కోలాహలంలో ఎవడి నగారా వాడు వాయిస్తూంటే మనకి నిజమైన సంగీతం ఏదో, అపస్వరం ఏదో సరిగ్గా వినపడడం లేదు. ముందుదారి ఏదీ కనబడ్డం లేదు. ఇలాంటప్పుడు యీ సంధి ఘడియల్లో మంచి చెడ్డల నిర్ణయం బుద్ధిహీనత. రానున్నది మహా విప్లవం. అంతవరకూ యిది ఆటవిడుపు సాయంత్రం.

"అయితే మిష్టర్ ఆనందం ! మనిద్దరం ఈ సమాజానికి వారసులమే. చెప్పండి ! మీ ఉపకారానికి ప్రతిఫలంగా నేనేం చెయ్యాలి"

"మీరు చెయ్యవలసిందికూడా స్వల్పమే. చూశారు కదూ ! అతని ప్రోనోటు కేసు ఒకటి వుంది. లా పుస్తకాల ప్రభావం వల్ల అది సివిల్ కేసయినా, క్రిమినల్ కేసుగా మార్చేశాం. కేసులో వరిచేను గొడవ ఒకటుంది. చేను ఒక్క వారం రోజులదాకా కొయ్యకుండా ఇంజంక్షన్ కావాలి.... మీరు గనక మీ బావగారి చెవుల్లో ఈ శాస్త్ర అజ్ఞ ఏ తెల్లారగట్టో వూదేశారంటే, తిరుగులేకుండా జరిగిపోతుంది. మీరు చెప్పింది కాదనడానికి వారికి గుండెల్లేవు....నేను కలుగజేసుకున్నా జరుగుతుందనుకోండి. కాని మీ మాటలో వున్న బలం లేదు" అన్నాడు ఆనందం.

"కేసులో అవతల పార్టీ ఎవరూ ?"

"సూరయ్య అని. చంద్రయ్య పినతండ్రి కొడుకే. వాడు చంద్రయ్యకి ఎనిమిదివేల రూపాయల బాకీ."

"అమ్మమ్మ ! పాపం, చాలా బీదవాడు. అతనికి ఉన్నది రెండు వందల ఎకరాల జిరాయితీ మాత్రమే. ఇంకా కొబ్బరితోటలూ, మామిడి తోటలూ ఇవి కాక."

"అయితే, ఈ చిన్న అప్పు ఎందుకు తీర్చలేడూ ?"

మాధవి గనక ఆ గడ్డమీద పుట్టి పెరిగి ఉంటే, ఆ ప్రశ్న వేసి ఉండదు. చంద్రయ్య, సూరయ్యలు కూడా ఒక్క రాత్రిలో వేల కొద్దీ రూపాయలు పేకాటలో ఓడిపోగలరనీ, ఓడిపోయి ప్రోనోట్లు రాసెయ్యగలరనీ ఆమెకేం తెలుసు ? పెళ్ళికూతురు అత్తారింటికి వెళితే, ఆమెవెనక రెండు వందల కావిళ్ళతో సారె బహుమతులు వెళతాయనీ, అరటి గెలల కావిళ్ళూ, గుమ్మడికాయల కావిళ్ళూ ఉంటాయనీ ఆమెకేం తెలుసు ? చంద్రయ్య ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలు చేయిస్తాడు; రకరకాల రాజకీయాల స్థానిక నాయకులకి ధన సహాయం చేస్తాడు. సర్కారు అఫీసర్ల పక్షపాతం అనేక మార్గాల్లో సంపాదిస్తాడు; ఇన్ని సంకీర్ణమయిన మనస్తత్వాలూ, పరస్పర విరుద్ధ ప్రవర్తనలూ మాధవికి ఎన్నడూ అనుభవంలో లేవు.

"కుటుంబ వైషమ్యాలూ, పట్టుదలలూ!" అన్నాడు ఆనందం.

క్షణ మాత్రం నిశ్శబ్దం. మాధవి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది. ఎంత నీరసంగా ఉంది !

"సరే, మిస్టర్ ఆనందం ! ఇంక మీరు వెళ్ళండి !" అంది, తొలగిపోయిన పైట సవరించుకుంటూ.

"సెలవు తీసుకుంటాను మేడమ్ ! గుడ్ నైట్ !"

* * *

మనుధర్మ సూత్రాల్నీ, బ్రిటిష్–ఇండియన్ న్యాయశాస్త్రాల్నీ అమలు జరిపే న్యాయాధికారి వేకువ వేళల్లో బంగళాకి చేరుకున్నాడు.

గదిలో జోడు చప్పుడు విని పక్కమీంచి లేచింది మాధవి. "ఎవరూ ? ఓహో బావగారా ! థ్రిల్లింగ్ బావా ! నువ్వింక రావేమో అనుకున్నాను. సరాసరి ఏ వండర్‌లాండ్‌కో వెళ్ళిపోయావనీ—"

"అక్కడ వెయ్యిమంది డార్లింగ్ మాధవులు వున్నారనీ"

"యూ నాటీ ! అదికాదు నిన్నరాత్రి అదేమిటి బావా ! అమాంతంగా రైలెక్కేశావే. నిన్ను క్రాక్ అనుకోవాలా వద్దా, చెప్పు !"

"తరవాత ఏం జరిగింది ! ఇంటికి ఎలా వచ్చావు ?"

"ఆనందం లేడూ, అతను లక్కీగా ముందు గదిలో కనబడ్డాడు, ఇంకెవరో కంట్రీబ్రూట్‌తో కలిసి. అతను తీసుకొచ్చాడు." అంటూ శ్రీమతి మాధవీదేవి మాంజిష్ఠతెరలు తొలగించి మంచంమీద కూర్చుంది. ఓరగా చేతులు పైకెత్తి మెటికలు విరిచింది.

గదినిండా సన్నని దీపకాంతి. బయట అకస్మాత్తుగా వాన. కిటికీలోంచి వచ్చే చల్లగాలికి దీపావళి వణుకుతోంది. గోడకి వేలాడే రాధాకృష్ణుల కాలెండరు కింద పడిపోయింది.

"జల్లు కొడుతోంది బావా, ఆ కిటికీ తలుపులు మూసెయ్."

అతను హిమవన్నగ యుగళి నిభ సంగీత సాహిత్యాలతో విరజిల్లే మాధవిని చూస్తూ యిలా అన్నాడు. 'మాధవీ! నా మట్టుకు యిదేదో నాలుగో జాముకలలాగ అనిపిస్తోంది. మేలుకున్నానో కలగంటున్నానో నాకే తెలియడం లేదు."

అతని గులాబీ కనుకొలకుల్లో అనురాగ తుషారాలు వర్షించి, గుండెల్లో ఇంద్ర ధనుస్సు కోర్కెలు ఫకాలు మన్నాయి !

* * *

నాలుగు రోజుల తరవాత—

ఆ సాయంత్రం వేలాది ప్రజలు మెరీనా తీరం దగ్గర గుమిగూడారు. ముఖ్యమైన రాజకీయ సభ ఏదో జరుగుతోంది. దేశంలో ఆకలి పిశాచాన్ని నిర్మూలించడం ఎలాగ అనే విషయాన్ని గురించి పలువురు నాయకులు ఉపన్యసిస్తున్నారు. సభ ప్రారంభకురాలు కుమారి మాధవీదేవి; అధ్యక్షుడు మాషా.

ఆ సాయంత్రం న్యాయాధికారీ, ఇంకో నలుగురు మిత్రులూ క్లబ్బులో కూర్చొని అప్పట్లో వాళ్ళని వేధించే సమస్యని ఎదుర్కొంటున్నారు. వాళ్ళ సమస్య ఆకలి

కాదు. దాహం. ఎన్ని తెల్లగుర్రాల్ని గొంతు లోకి తోలించినా, వాళ్ళ దాహం తీరడం లేదు.

అదే సాయంత్రం హనుమంతు లంకలో సూరయ్య వరిచేను దగ్గిర ఘోరమైన దొమ్మి జరిగింది. కారణం, చేను తాత్కాలికంగా కొయ్యకూడదనే ఇంజంక్షన్ ఉత్తరువు. దొమ్మిలో ఇద్దరు మరణించారు. సలభై ఆరుగురికి గాయాలు తగిలాయి. తరవాత చంద్రయ్య, సూరయ్యలతోపాటు మరో రెండు వందల మందిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు దిన పత్రికలు ప్రకటించాయి.

ఆ సాయంత్రం మిస్టర్ ఆనందం తన భార్యని వెంటబెట్టుకుని సినీమాకి వెళ్ళాడు. మొదటి ఆటకి పూరా జనం. అపూర్వ నటీనట సమ్మేళనం. అద్భుతమైన డాన్సులు, వీనులకి విందైన సంగీతం. అందుకే మిస్టర్ ఆనందం తన భార్యని వెంటబెట్టుకు వెళ్ళాడు. ఇక్కడ 'తనభార్య ఆనందం'లో పునరుక్తిదోషంలేదు. ఆనందం విషయంలో అటువంటి స్పష్టీకరణ అవసరం

ఆ సాయంత్రం చంద్రయ్య కొబ్బరి తోటలో మిణుగురులు యథాప్రకారంగానే మెరిశాయి; కీచురాళ్ళు అరిచాయి. నాలుగైదు కొబ్బరి మట్టలు ఎండి కింద రాలి పోయాయి.

ఆ సాయంత్రం పంచాంగం ప్రకారం పర్జ్యాలు లేవు. జాతీయ అంతర్జాతీయ రాజకీయాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ జరగ లేదు.

ఇంతే కథనం. అయితే నిశిత బుద్ధిగల విమర్శకుడు కథ ప్రారంభంలో వచ్చిన పాత్రలు కథాంతంలో ఏమయాయి అని పరిశీలించినా భయపడవలసిన అవసరం ఏమీ లేదు. అన్నీ సహజ పరిణామాన్నే పొంది ఆటలో చివరికి పండిపోయాయని అతడు పోల్చుకోగలుగుతాడు. లోకమందలి మంచి చెడులు లోకులకేవదలడం కథకుడికీ, విమర్శకుడికీ క్షేమం.

★★★

# పారిపోయిన కాలాలు

# పాతకాలపు జ్ఞాపకాలు

ప్రగతిశీల దృక్పథాల ఫలస్వ᳚పం ప్రణాళికావిధానం. ప్రణాళికా విధానం అప్పుడే మనదేశంలో పదహార సంవత్సరాల తారుణ్యాన్ని, పసిమి లావణ్యాన్ని సంతరించుకున్నది. పద ీరు సంవత్సరాల ప్రాయం పట్టపగ్గాలు ఉండని పరువానికి ప్రారంభం వంటిది సామాన్యుని సర్వతోముఖ సౌభాగ్యానికి ప్రణాళికా విధానం పాలపుంతల్ని వే ందని సర్వత్రా గుర్తించబడింది.

సామాన్యుని పరిస్థితి మన దే ంలో సత్వరంగా చక్కబడవలసి ఉంది. అందుకే మన ప్రణాళికల్లో వ్యవసాం నికి, నీటి పారుదల పథకాలకు అంత ప్రాధాన్యం. భూసంపద గరిష్ఠవినిౕ గం చాలవరకు నీటి పారుదల వసరుల కేంద్రీకృత అభివృద్ధిమీద ఆధారపడి ంది.

ప్రథమ, ద్వితీయ, తృతీయ ః చవర్ష ప్రణాళికల కాలంలో 9.53 లక్షల ఎకరాలకు నీటిపారుదల వసతి కల్పిం బడింది. నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో సహా అన్ని భారీ, మధ్య తరగతి నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద అదనంగా 25.13 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడుతుందని భావిం బడుతున్నది.

తృతీయ ప్రణాళిక ఆరంభంలో మన రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలు 63.19 లక్షల టన్నులు. తృ ీయ ప్రణాళిక కాలంలోనే అదనంగా మరో 26.67 లక్షల టన్నుల ఆహా ధాన్యాల్ని ఉత్పత్తిచేయడానికి అవకాశం కల్పించబడింది. నాలుగవ ప్రణాళిక ః లంలో అదనంగా 40.48 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలన ది మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించ గలిగితే, తృతీయ ప్రణాళిక చివరిన త్పత్తిచేసిన ఆహార ధాన్యాలకంటె 41.6 శాతం ఎక్కువ ఆహారధాన్యాలను ఉః త్తిచేసినట్టవుతుంది.

బృహత్తరమైన నాగార్జునసాగ ప్రాజెక్టు నిర్మాణంలో మొదటి దశ పూర్తిఅయింది. శాలికేదారాలలో విశా మైన ప్రాంతాలు సస్యశోభితం కావడానికి వీలుగా నాగార్జునసాగర్ నుండి మన శ ాలకు సంతతధారగా చల్లని సలిలాలు ప్రవహించనున్నాయి.

రక్కసి వంటి ఆకలికి వ్యతిరే ంగా చదల చీకటివలె కరడుగట్టిన పేదరి కానికి వ్యతిరేకంగా మనం జరుపుత ్న సాహసోపేతమైన సమరంలో నీటి పారుదల ప్రాజెక్టులు మన పాలిట జయమూలమైన గాండీవాలు, అవే మన అజేయమైన అస్త్రశస్త్రాలు.

మన ప్రాజెక్టులన్నీ ఫలస్వర పం ధరిస్తే, మన పథకాలన్నీ చల్లని చూపులు ప్రసరిస్తే కరువులు, కాటకాల గత కాలపు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి; కథలుగా కరిగిపోతాయి.

టి. రామచంద్రరావు,
డైరెక్టర్,
సమాచార పౌర సంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.